సాక్షి
ఆదిలాబాద్

గురువారం । 4 । జూలై । 2024



ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా
ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో బుధవారం టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఛాత్రోపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

నేడు దొడ్డి కొమురయ్య వర్ధంతి
కైలాస్‌నగర్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఈ నెల 4న ఉదయం 11గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాజర్షి షా ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కుర్మ కులస్తులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

గరిష్ఠం/కనిష్ఠం
32.0/25.0

వాతావరణం
ఆకాశం మేఘావృతమై ఉంటుంది. గాలిలో తేమశాతం పెరగనుంది. పలుచోట్ల ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

అంకోలి పీహెచ్‌సీ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న వైసీ శ్రీనివాస్

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి పీహెచ్‌సీని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వైసీ శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు వ్యాక్సిన్ గది, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. మండల వైద్యాధికారి సర్ఫరాజ్‌ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వానాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలన్నారు. అనంతరం ఆ సుపత్రిని అనుకొని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. వారి వెంట ఆస్పత్రి సిబ్బంది తదితరులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం
ఆదిలాబాద్‌టౌన్: సంచార ఆరోగ్య బృందాలను తరలించేందుకు అద్దె వాహనాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ ప్రకటనలో తెలిపారు. వైద్యారోగ్య శాఖలో పీఎం జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు కేంద్రాలైన అంకోలి, భీంపూర్(టి), హస్నాపూర్, ఇంద్రవెల్లి, నార్నూర్ ప్రాంతాల్లో ఈ వాహనాలు నడపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏడు సీట్లు కలిగిన ట్యాక్సీ ప్లేట్ యజమానులు ఈనెల 5లోగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నెలకు రూ.45వేలు అద్దె చెల్లించనున్నట్లు తెలిపారు.

డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి
ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ కల్పన ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 15 నుంచి శిక్షణ ప్రారంభమై 30 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఫీజుగా రూ.15,600 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్, బ్యాచ్ నంబర్ కలిగి ఉన్నవారు అర్హులని తెలిపారు. వివరాలకు ఆదిలాబాద్ డిపో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె యూసుఫ్‌ను 7382840349నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పెట్టుబడి సాయానికి ప్రణాళికలు



మాట్లాడుతున్న పుల్లయ్య

బేల: వ్యవసాయంలో భాగంగా అన్నదాతకు అందించనున్న పెట్టుబడి సాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. మండలకేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో, డోప్టాల గ్రామంలో బుధవారం రైతు భరోసా ప్రత్యేక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడి సాయం ఎన్ని ఎకరాల వరకు అందించాలనేది రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మోహన్, సహకార సంఘాల చైర్మన్లు బాలచందర్, జితేందర్, సీఈవోలు తిరుపతి, ఠాక్రే ప్రఫుల్, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

'బదిలీ' ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి
ఆదిలాబాద్‌టౌన్: బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, జాదవ్ అశోక్ ప్రటనలో తెలిపారు. అంతర్గత రేషనలైజేషన్‌తో ఎస్జీటీలకు తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య, రిలీవ్ పేరుతో నిలువరించడం సరికాదని తెలిపారు. వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, వీవీలను నియమించాలని డిమాండ్ చేశారు.

అంతా ప్రత్యేకమే!

- ఇప్పటికే జీపీల్లో స్పెషలాఫీసర్లు
- తాజాగా మండల, జెడ్పీ పాలకవర్గాలకు తెర
- 'స్పెషల్' పాలనకు రంగం సిద్ధం



కైలాస్‌నగర్: మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాలకు ఈ నెల 4, 5 తేదీల్లో తెరపడనుంది. ఇప్పటికే పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండగా మండల, జిల్లా పరిషత్‌ల్లోనూ ఒకటి, రెండు రోజుల్లో స్పెషలాఫీసర్లు బాధ్యతలు చేపట్టనున్నారు. జెడ్పీ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ కొనసాగనుండగా.. ఎంపీపీలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించనున్నారు. అయితే ప్రస్తుత పాలకవర్గాలు నిధులలేమితో ఆశించినంతగా పనులు చేపట్టకుండానే ముగిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సార్లు ప్రత్యేకాధికారుల పాలన కొనసాగగా స్వరాష్ట్రంలో తొలిసారి కానుంది.

పూర్తి ఎజెండాపై జరగని చర్చ

ఈ ఐదేళ్లలో ఆదిలాబాద్ జెడ్పీ సర్వసభ్య సమావేశాలు 16 సార్లు నిర్వహించారు. మరో మూడు సమావేశాలు కోరం లేక వాయిదా వేశారు. ప్రతీ సమావేశానికి 42 అంశాలతో ఎజెండా సిద్ధం చేసినప్పటికీ ఏ ఒక్క సమావేశంలోనూ పూర్తిస్థాయిలో చర్చ జరగలేదనే విమర్శలున్నాయి. మధ్యాహ్నం వరకు కేవలం ఐదు, ఆరు ప్రధాన శాఖలపైనే చర్చించేవారు. భోజనం అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు ప లువురు సభ్యులు హాజరుకాకపోవడంతో ఎజెండా చర్చించకుండానే సమావేశాలను ముగించేవారు. అనేక అంశాలపై తీర్మానాలు చేసినప్పటికీ అమల్లో ఏ ఒక్కటి కార్యరూపం దాల్చకపోవడం గమనార్హం. సమావేశాలకు ప్రజాప్రతినిధుల హాజరు సైతం అంతంతమాత్రంగానే కనిపించింది. ముఖ్యంగా ఎమ్మెల్సీలు జెడ్పీ సమావేశాలను అంతగా పట్టించుకోలేదు. ఇందుకు వారి హాజరుశాతమే నిదర్శనం.

నిధులు, పనుల్లేకుండానే పూర్తయిన పాలన

ప్రస్తుత జెడ్పీ సభ్యులకు పాలనాపరంగా అంతగా కలిసిరాలేదనే చెప్పవచ్చు. రెండేళ్ల సమయం కరోనాతోనే గడిచిపోయింది. మూడేళ్ల పాటు పాలన చేపట్టినప్పటికీ జెడ్పీకి అరకొరగానే నిధులు అందాయి. నాలుగేళ్ల పాటు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాగా, రెండుసార్లు మాత్రమే రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. వచ్చిన అరకొర నిధులతో జిల్లాలో మొత్తం 292 పనులు మంజూరు చేశారు. ఇందులో ఇప్పటి వరకు 268 పూర్తి చేశా రు. మిగతా పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేపట్టిన గత ప్రభుత్వం జిల్లా పరిషత్‌కు నిధుల కేటాయింపు తగ్గించింది. ఫలితంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించేఅవకాశం లేకుండా పోయిందనే అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.

ఆదిలాబాద్ జిల్లా పరిషత్ 1959లో ఆవిర్భవించింది. ఇప్పటి వరకు 22 మంది చైర్మన్‌లుగా సేవలందించారు. పల్సికర్ రంగారావు తొలి చైర్మన్‌గా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడిగా ఉన్న ఆదిలాబాద్ జెడ్పీకి ఐదుసార్లు

ఐదు సార్లు ప్రత్యేక పాలన

ప్రత్యేకాధికారుల పాలన కొనసాగింది. ఐదుగురు కలెక్టర్లు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు నిర్వహించారు. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జెడ్పీ చివరి చైర్‌పర్సన్‌గా నిర్మల్‌కు చెందిన శోభారాణి వ్యవహరించారు. 2019లో జెడ్పీలను పునర్విభజించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు జెడ్పీలను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించింది. ఈ క్రమంలో ఆదిలాబాద్ చైర్మన్‌గా 2019 జూలై 5న జనార్దన్ రాథోడ్ బాధ్యతలు స్వీకరించాడు. ఈ నెల 5తో ఆయన పదవీ కాలం ముగియనుంది. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రత్యేకాధికారి పాలన అనివార్యమైంది. జెడ్పీ స్పెషలాఫీసర్‌గా కలెక్టర్ బాధ్యతలు చేపట్టనున్నారు. అటు మండల పరిషత్‌ల్లోనూ పాలకవర్గాల గడువు నేటితో ముగియనుంది. వీటిలోనూ ప్రత్యేకాధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు.

జిల్లా పరిషత్‌కు మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధుల వివరాలు

సంవత్సరం	వచ్చిన నిధులు (రూ.కోట్లలో)	మంజూరు చేసిన పనులు	పూర్తయినవి
2020-21	2.70	114	111
2021-22	2.09	82	66
2022-23	2.16	94	78
2023-24	2.19	114	51
రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన నిధులు			
2021-22	3.85	175	164
2022-23	3.80	117	104

ఉద్యోగులకు తీపికబురు

- సాధారణ బదిలీలకు సర్కారు గ్రీన్ సిగ్నల్
- ఇక ఊపందుకోనున్న ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ
- ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారిలో హర్షం



కైలాస్‌నగర్: దీర్ఘకాలంగా ఒకే చోట పనిచేస్తూ బదిలీ కోసం ఏళ్లుగా నిరీక్షిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర సర్కారు తీపికబురు అందించింది. సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఈ ప్రక్రియ నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏళ్ల తరబడి పాతుకుపోయిన ఉద్యోగులకు బదిలీ అనివార్యం కానుంది. ఈ క్రమంలో జిల్లాలో పలువురు జిల్లాస్థాయి అధికారులతో పాటు ఉద్యోగులకు స్థానచలనం కలిగే అవకాశముంది. సర్కారు నిర్ణయంపై ప్రభుత్వ ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

40శాతానికి మించకుండా బదిలీలు

12ఏళ్లుగా ఎలాంటి బదిలీలు లేకపోవడంతో పలువురు జిల్లా స్థాయి అధికారులతో పాటు ఉద్యోగులు దీర్ఘకాలంగా ఒకే చోట పాతుకుపోయారు. కొన్ని శాఖల్లోని అధికారులైతే 20 ఏళ్లుగా అదే చోట పనిచేస్తున్నారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి రెండేళ్ల సర్వీస్ పూర్తి కాని ఉద్యోగులను బదిలీ చేయవద్దని సూచించిన ప్రభుత్వం ఒక స్థానంలో నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని మాత్రం తప్పనిసరిగా బదిలీ చేయాలని ఆదేశించింది. అలాగే వచ్చే ఏడాది జూన్ 30 వరకు పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు బదిలీల నుంచి మినహాయింపునిచ్చింది. అయితే కార్యాలయ విధులకు అటంకం కలగకుండా ఉండేలా ఏ క్యాడర్‌లోనైనా 40శాతానికి మించి బదిలీలు చేయవద్దని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీంతో దీర్ఘకాలంగా పాతుకుపోయిన వారితో పాటు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ తప్పనిసరిగా బదిలీ అయ్యే అవకాశం ఉంది. గతంలో పలుమార్లు బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రయోజనం లేక నిరాశలో ఉన్న ఉద్యోగులు, అధికారులు సర్కారు నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనుకూలమైన చోటుకు వెళ్లేందుకు నెల ముందు నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టిన వారు ప్రస్తుతం ముమ్మరం చేశారు.

15 రోజుల పాటు అవకాశం

ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేసిన ప్రభుత్వం బదిలీల ప్రక్రియ పూర్తి చేసేందుకు 15 రోజుల పాటు గడువు విధించింది. ఈ నెల 5న బదిలీల ప్రక్రియను ప్రా రంభించి 20వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించింది. దీంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ప్రక్రియ గురువారం నుంచి మొదలు కానుంది. ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించింది. సీనియారిటీ జాబితా, ఖాళీల వివరాలను కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచడంతో పాటు ఆన్‌లైన్‌లోనూ ఆయా శాఖల వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా పొందుపరచాలని సూచించింది.

ఆ అధికారుల పరిస్థితేంటో...

ఇటీవల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన, ఇతర జిల్లాల నుంచి మన జిల్లాకు బదిలీపై వచ్చిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ అధికారులు తిరిగి తమ సొంత ప్రాంతాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికల నిర్వహణ కోసమే ప్రభుత్వం తమను బదిలీ చేసినందున తిరిగి పాత పోస్టింగ్ చోటికే పంపించేలా చర్యలు ఉంటాయనే గంపెడాశతో ఉన్నారు. అయితే ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేసిన ప్రభుత్వం వీరి విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టతనివ్వలేదు. వారిని తమ సొంత ప్రాంతాలకు బదిలీ చేస్తుందా.. లేక స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు కొనసాగిస్తుందా అనేది ప్రస్తుతం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

టూటౌన్ సీఐ అశోక్ బదిలీ
ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ టూటౌన్ సీఐ అశోక్ బుధవారం బదిలీ అయ్యారు. దీనికి సంబంధించి మల్టీజోన్-2 ఐజీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనను ఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈయన స్థానంలో హైదరాబాద్ ఇంటెలిజెన్స్ కార్యాలయంలో పనిచేస్తున్న సీహెచ్ కరుణాకర్ రావును ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు.

కాంగ్రెస్ గూటికి మరో ఇద్దరు కౌన్సిలర్లు

- మంత్రి సీతక్క సమక్షంలో చేరిక

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు గులాబీ గూటి నుంచి కాంగ్రెస్‌లో చేరిన వైస్‌చైర్మన్ జహీర్ రంజానీపై అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో ఆ పార్టీ కౌన్సిలర్లు వరుసగా బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెబుతున్నారు. బుధవారం మరో ఇద్దరు కౌన్సిలర్లు హస్తం పార్టీలో చేరడం గమనార్హం. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 45వ వార్డు కౌన్సిలర్ బండారి సతీశ్, 44వ వార్డు కౌన్సిలర్ షహనాజ్ బేగం తనయుడు ఇమ్రాన్ పార్టీ సీనియర్ కౌన్సిలర్ కలాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. తాజా చేరికలతో బల్దియాలో కాంగ్రెస్ బలం 18కి



మంత్రి సీతక్క సమక్షంలో పార్టీలో చేరిన కౌన్సిలర్లు

పెరిగింది. కాగా జహీర్ రంజానీ బీఆర్ఎస్‌లో ఉండగానే ఆయనపై అవిశ్వాసం పెట్టాలనే అంశాన్ని తెరపైకి తెచ్చి పలువురు కౌన్సిలర్ల సంతకాలు సేకరించిన ఇమ్రాన్ ఆ పార్టీని వీడటంపై తీవ్ర చర్చ సాగుతోంది. ఇందులో పీసీసీ కార్యదర్శి మల్లేశ్, డేరా కృష్ణారెడ్డి, అఖిల్ రెడ్డి పాల్గొన్నారు.

సర్కారు భూములు అన్యాక్రాంతం కావొద్దు

- పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- కలెక్టర్ రాజర్షి షా

కైలాస్‌నగర్: ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. బుధవారం ఆయన రాజీవ్ స్వగృహ లేఅవుట్‌ను పరిశీలించారు. అగ్రజ టౌన్‌షిప్ గృహ నిర్మాణానికి సంబంధించిన అంతర్గత రోడ్లు, విద్యుత్, నీరు, ప్రహరీ వంటి అభివృద్ధి పనుల తీరును పరిశీలించారు. జీటీఐపీసీ నోడల్ ఏజెన్సీ డిప్యూటీ జోనల్ మేనేజర్ రాందాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సర్వేనంబర్ 170లోని ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన నిర్మాణాలను పరిశీలించారు. కమిషనర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గుంట భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలు గుర్తించి వాటి చుట్టూ ఫెన్సింగ్, బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల పరిరక్షణకు గాను రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అక్రమంగా నిర్మించిన లే అవుట్‌లను గుర్తించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ తదితరులున్నారు.



సర్వేనంబర్ 170లో వెలిసిన నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

దివ్యాంగుల పింఛన్ పెంచాలి

- కలెక్టరేట్ ఎదుట ఎన్‌పీఆర్‌డీ ధర్నా

కైలాస్‌నగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు పింఛన్ పెంచి అందించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆత్రం నగేశ్ డిమాండ్ చేశారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆందోళనచేపట్టారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.300లను రూ.3 వేలకు పెంచాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూ.6వేల పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి ఆరిఫా, అనసూయ, పొచ్చన్న తదితరులున్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దివ్యాంగులు

మత్తు వీడేలా.. ఏడీసీ

- మత్తు పదార్థాల నిరోధానికి యాంటీ డ్రగ్ కమిటీలు
- జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో ఏర్పాటు
- పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు
- హెల్ప్‌లైన్ సైతం అందుబాటులోకి..



జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ గౌస్ ఆలం

ఆదిలాబాద్‌టౌన్: కొంత మంది యువత, విద్యార్థులు మత్తుకు అలవాటుపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో విద్యార్థి దశ నుంచే వీటిని నిరోధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీ(ఏడీసీ)ల ఏర్పాటుకు పోలీసుశాఖ సన్నద్ధమైంది. మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో నిర్మూలించే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. జిల్లాలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, పాలిటెక్నిక్ తదితర విద్యాసంస్థల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ప్రిన్సిపాళ్లు, హెడ్‌మాస్టర్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా రూపకల్పన చేస్తున్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలను విద్యాసంస్థల్లోనే కాదు.. బయట ఎక్కడైన సేవించినా, రవాణా చేసినా, క్రయ విక్రయాలు జరిపినా సమాచారం అందించే విధంగా కమిటీలు దోహద పడేలా చూస్తున్నారు.

జిల్లాలో..

జిల్లాలో 1,460 వరకు పాఠశాలలు ఉన్నాయి. అలాగే 75 వరకు జూనియర్, 20 వరకు డిగ్రీ కళాశాలలు, రిమ్స్ వైద్య కళాశాల, పాలిటెక్నిక్, వ్యవసాయ కళాశాల, ఐటీఐ, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల తదితర విద్యా సంస్థలు ఉన్నాయి. ఇటీవల కలెక్టర్ అధ్యక్షతన పోలీసు, విద్య, సంక్షేమ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యే క సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

కమిటీల్లో సభ్యులు ఇలా..

ఈ కమిటీలో ఐదుగురు సభ్యులు తప్పనిసరిగా ఉండేలా చూస్తున్నారు. కళాశాలలో ప్రిన్సిపాల్, పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత వార్డు సభ్యులు, సర్పంచ్, కౌన్సిలర్, స్టేషన్ హౌస్‌ఆఫీసర్ (సీఐ), ఎస్సై, ఎన్‌జీఓ సభ్యుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు సభ్యులుగా ఉండేలా చర్యలు చేపడుతున్నారు. చైర్మన్‌గా ప్రిన్సిపాల్/ప్రధానోపాధ్యాయులు ఉంటారు. ఈ కమిటీలను ఏర్పాటు చేసి tsnabho& hyd@tspolice. gov. in వెబ్‌సైట్‌కు వివరాలు పంపాల్సి ఉంటుంది.

మత్తులో తూగుతూ..

కొంత మంది విద్యార్థులు, యువకులు తెలిసీ తెలియని వయస్సులో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. కొందరు వ్యక్తులు విద్యార్థులకు ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని నిరోధించేందుకు పోలీసు శాఖ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ కమిటీలు విద్యార్థులకు మత్తు పదార్థాలతో కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే వీటికి అలవాటుపడ్డ వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. విద్యాసంస్థల్లో ఉండే టాయిలెట్స్, సమీపంలో ఉండే దుకాణాలు, క్యాంటీన్లను తరచూ తనిఖీలు చేసేలా కమిటీలు పనిచేయనున్నాయి.

హెల్ప్‌లైన్ ఏర్పాటు..

మత్తు పదార్థాలు సేవించడంతో పాటు క్రయ, విక్రయాలు జరిపే వారి వివరాలు తెలియజేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ నంబర్ 8712671111ను అందుబాటులోకి తెచ్చింది. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నారు. అలాగే జిల్లా స్థాయిలో డీఎస్పీ స్థాయి అధికారిని నోడల్ అధికారిగా ఉంటారు. సంబంధిత పోలీసు స్టేషన్ల పరిధిలోని సీఐలు తరచూ విద్యా సంస్థలను పర్యవేక్షించడం, సమావేశాలు నిర్వహించడం, కౌన్సెలింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది.

డ్రగ్స్‌ను అంతమొందిస్తాం



జిల్లాలో మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో అంతమొందించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఎవరైనా గంజాయి, ఇతర డ్రగ్స్ సరఫరా చేసినా, క్రయ విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తప్పవు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో యాంటీ డ్రగ్ కమిటీ(ఏడీసీ)లను విద్యా సంస్థల్లో ఏర్పాటు చేస్తున్నాం. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. అలాగే డ్రగ్స్‌కు అలవాటు పడ్డవారిని డీఅడిక్షన్ సెంటర్‌కు పంపిస్తాం. కౌన్సెలింగ్ నిర్వహిస్తాం. విద్యార్థులు మత్తుకు అలవాటు పడకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలి.

– గౌస్ ఆలం, ఎస్పీ

కమిటీలు ఏర్పాటు చేశాం



కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశాం. వీటి బాధ్యతలను వారికి తెలియజేశాం. విద్యార్థులు ఎవరైనా మత్తు పదార్థాలు సేవించినా, సరఫరా చేసినా నిఘా పెట్టేలా ఈ కమిటీలు పనిచేస్తాయి.

– జలగం అనిత, ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఆదిలాబాద్

మాదకద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు
బజార్‌హత్నూర్: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా సరిహద్దున మహారాష్ట్ర ఉన్నందున ఈ మేరకు ప్రతి రోజు తనిఖీలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణతో పాటు నకిలీ విత్తనాల కట్టడికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట ఎస్సై నరేశ్, ఏఎస్సై దారాసింగ్, సిబ్బంది ఉన్నారు.

క్లుప్తంగా

కొండచిలువను పట్టుకున్న స్నేక్‌క్యాచర్


కొండచిలువను పట్టుకున్న అనిల్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ చౌరస్తాలో మంగళవారం రాత్రి కొండ చిలువను గమనించిన స్థానికులు బ్లూకార్ట్ పోలీసు సిబ్బంది అజార్‌ఖాన్, అనిల్‌కు సమాచారం అందించారు. వెంటనే వారు స్నేక్ క్యాచర్ అనిల్‌కు సమాచారం అందించ డంతో చాకచక్యంగా కొండచిలువను పట్టుకు న్నాడు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకు న్నారు. అర్ధరాత్రి పిలవగానే వచ్చి కొండచి లువను పట్టుకున్న అనిల్‌ను, బ్లూకార్ట్ సిబ్బం దిని పలువురు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో నక్క మృతి

భైంసారూరల్: భైంసా–నిర్మల్ జాతీయ రహ దారిపై మాటేగాం గ్రామ సమీపంలో బుధ వారం గుర్తు తెలియని వాహనం ఢీకొని నక్క మృతి చెందింది. గమనించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అం దించడంతో ఖననంచేశారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

ఆదిలాబాద్‌రూరల్: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఆర్కే కాలనీకి చెందిన విద్యార్థి గోపాల్ (14) బుధవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన్నట్లు ఏఎస్సై యూనుస్ తెలిపారు. సదరు విద్యార్థి గల్లీలో ఆడుకుం టూ వెళ్తున్న క్రమంలో కూలర్‌కు తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

కౌలురైతు ఆత్మహత్య


సంతోష్ (ఫైల్)

పెంబి: ఆర్థిక ఇబ్బందుల తో కౌలురైతు మృతి చెం దిన సంఘటన మండ లంలో చోటు చేసుకుం ది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల మేరకు మండ లంలోని యాపలగూ డకు చెందిన అర్క సంతోష్ (28) తనకున్న ఎకరంతో పాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకుని అందులో పత్తి విత్తనాలు విత్తాడు. వర్షాలు కురియక విత్తనాలు మొలకె త్తక పోవడంతో పంట సాగుకు చేసిన అప్పు లు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపానికి గురయ్యాడు. మంగళవారం సాయంత్రం కడెం వాగు ఒడ్డున గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. స్థానికులకు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్‌లో ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకోసం నిర్మల్‌కు తీసుకెళ్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి

లోకేశ్వరం: మండలంలోని హవర్గ గ్రామానికి చెందిన పర్స భోజన్నపై భూతగాదా విష యంలో అదే గ్రామానికి చెందిన లక్ష్మణ్ జూన్ 24న దాడి చేయడంతో తీవ్రగాయాల య్యాయి. నిర్మల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందాడు.

సికిల్ సెల్ సెంటర్ తనిఖీ


కేసులు పరిశీలిస్తున్న అధికారి ప్రభాకర్‌రెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: సికిల్ సెల్ రాష్ట్ర అధికారి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగం గా బుధవారం అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మావల మండలంలో గల వాఘాపూర్ సబ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. సబ్ సెంటర్‌లో రక్త హీనతతో బాధపడు తున్న కేసులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మం డల వైద్యాధికారి సర్ఫారాజ్, జిల్లా ఆఫీస్ అధికారి డీడీఎం శివప్రసాద్, వాఘాపూర్ సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పీ రోజారమణి, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్‌సింగ్ ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యే దుస్థితి వచ్చిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జీపీల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అధికారంలోకి వ చ్చి ఆరు నెలలు గడుస్తున్నా పంచాయతీల్లో ఎలాం టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. కనీస పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి పనులు చేసు కోలేని పరిస్థితుల్లో గ్రామ పంచాయతీలు ఇబ్బందు లు ఎదుర్కొంటున్నాయన్నారు. జీపీల్లోని ట్రాక్టర్ల లో డీజిల్ నింపుకోలేని స్థాయికి నిర్వహణ దిగజారి ందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం గ్రామ పంచాయతీలను పట్టించుకోలేదన్నారు. కేం ద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను స్థానిక సం స్థలకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. సమావే శంలో బీజేపీ నాయకులు యతీంద్రనాథ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

- కలెక్టరేట్ ఎదుట ఏబీవీపీ ధర్నా

కైలాస్‌నగర్: విద్యారంగ సమస్యల పరిష్కారంతో పాటు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియామకానికి డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వ హించారు. పలువురు కార్యాలయ గేటు ఎక్కి లోనికి వెళ్లేందుకు యత్నించారు. అయితే వారిని పోలీసు లు సముదాయించి ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలవుతున్నా ఇంకా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచ నీయమన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం తో పాటు స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలనే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, నిఖిల్, శివసాయి, హరీశ్, కార్తీక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు పక్కాగా చేపట్టాలి

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాలో పంటల బీమా, పం టల నమోదును పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవ సాయాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించాలని సూచిం చారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసిన, విక్ర యించినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డీఏవో అంజిప్రసాద్ తదితరులున్నారు.

విద్యార్థులపై కోతుల దాడి


గాయపడిన విద్యార్థిని

బోథ్: మండలంలోని పొచ్చెర ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఇద్దరు విద్యార్థులపై కోతులు దాడి చేయడంతో గాయాలయ్యాయి. పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న అయిట్ల చరిత, మూడో తరగతి చదువుతున్న సుస్మితపై కోతులు దాడి చేయ డంతో గాయాలయ్యాయి. వెంటనే బోథ్‌లోని సీహెచ్‌సీకి తరలించారు. నిత్యం పాఠశాలలోకి కోతులు వచ్చి విద్యార్థులు, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని గ్రామ స్తులు పేర్కొంటున్నారు. అధికారులు కోతు లను నియంత్రించాలని కోరుతున్నారు.

అదనపు కట్నం కేసు నమోదు

మంచిర్యాలక్రైం: దేశ వ్యాప్తంగా ఈనెల 1 నుం చి నూతన చట్టాలు అమలుకాగా మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్లో అదనపు కట్నం కింద బుధవారం తొలికేసు నమోదైంది. గతంలో అదనపు కట్నం కింద నమోదు చేసే కేసుల్లో 498(ఏ) నమోదు చేసేవారు. కొత్త చట్టం అమ లైన తర్వాత కొత్త సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రాజయ్య తెలిపారు. పట్టణంలోని కాలేజీరోడ్‌కు చెందిన నామగాని ఓదెలు–మల్లమ్మ దంపతుల కుమార్తె రమను జైపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని సాయిచందర్ గౌడ్ ఆరేళ్ల క్రితం పెద్దల ఒప్పందం మేరకు ప్రేమ వివాహం చేసుకున్నాడు. పెళ్లిలో వరక ట్నం కింద రూ.6 లక్షల నగదు అందజేశారు. కొంత కాలంగా సాయిచందర్ గౌడ్, అతని బాబాయ్ శంకర్‌గౌడ్ అదనపు కట్నం తేవా లని వేధిస్తుండడంతో రమ మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

కత్తిపోట్ల కలకలం..

- ఒకరిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు


రిమ్స్‌లో చికిత్స పొందుతున్న రాహుల్

ఆదిలాబాద్‌రూరల్/ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాల నీలో బుధవారం రాత్రి కత్తిపోట్ల ఘటన కలకలం రేపింది. ఎస్సై ముజాహిద్ తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ కాలనీకి చెందిన రాహుల్, ఇమ్రాన్ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో రాహుల్‌పై ఇమ్రాన్ కత్తితో దాడి చేయ డంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే రాహుల్‌ను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా దాడి చేసిన వ్యక్తిపై హత్యాయత్నం కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్స


వివరాలు వెల్లడిస్తున్న డైరెక్టర్ జైసింగ్ రాథోడ్

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్‌లో అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన వ్యక్తికి రిమ్స్‌లో న్యూరో సర్జరీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో డైరెక్టర్ వెల్లడిం చారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన రోహన్‌కు ఈ నెల 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైంది. కుటుంబ సభ్యులు రిమ్స్ ఆస్ప త్రిలో చేర్పించారు. అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉండగా న్యూరోసర్జన్ విజయ్ మోహన్ శస్త్ర చికిత్స చేశారు. పది రోజుల పాటు పర్యవేక్ష ణలో ఉంచి డిశ్చార్జ్ చేశారు. ఈ ఆపరేషన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేయిస్తే రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చవుతుందని డైరెక్టర్ తెలిపారు. రిమ్స్‌లో న్యూరో, కార్డియాలజీ, యూరాలజీ, ఇతర సేవలు అందుబాటులో ఉన్నాయని, రోగులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో వైద్యులు ఇద్రిస్ అక్బాని, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి


బుచ్చన్న (ఫైల్)

కడెం: మండలంలోని నర్సా పూర్ గ్రామం సమీపంలో ఈ నెల 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దస్తురాబాద్ మండలం దేవునిగూడెం గ్రామానికి చెందిన గుజ్జుల బుచ్చన్న (60) చికిత్స పొం దుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం ఎక్సెల్ వాహనంపై వస్తున్న బుచ్చ న్నను కారు ఢీ కొట్టడంతో తలకు గాయాల య్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే నిర్మల్ ఆస్ప త్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విష మించడంతో బుధవారం మృతి చెందాడు. మృ తుని తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమా దానికి కారణమైన మెట్‌పల్లికి చెందిన డ్రైవర్ రవీం దర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు.

బాసర ట్రిపుల్‌ఐటీకి విద్యార్థుల ఎంపిక

బాసర ట్రిపుల్‌ఐటీలో ప్రవేశానికి ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా నుంచి వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఎంపికయ్యారు.

మామడ: నిర్మల్ జిల్లా మామడ మం డలంలోని పొన్కల్, కొరిటికల్, మామడ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలల్లో వి ద్యను అభ్యసించిన 11 మంది విద్యార్థు లు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యా రు. పొన్కల్ పాఠ శాలకు చెందిన సుతారి సాకేత్, పలి కొండ లక్ష్మణ్, పత్రి ప్రవస్థి, మామడ పాఠశాలకు చెందిన కృష్ణ, శివకుమార్, పల్లవి, ప్రశాంత్, కొరిటికల్ పాఠశాలకు చెందిన మద్దుల రాహుల్, మేకల అభిలాష్, మేక ల చెల్సి, బట్టు సవిత ఎంపి కయ్యారు. ఎంపికైన విద్యార్థులను పొన్కల్ పాఠశా లలో ప్రధానోపాధ్యాయుడు అరవింద్‌కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

తాంసి: మండలంలోని కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బాసర ట్రిపుల్ ఐటీకి 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయుడు కిష్టన్న తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపి కయ్యారు. బుధవారం విడుదల చేసిన జాబితాలో సీట్లు సాధించారు. పాఠశాలకు చెందిన మనీషా, గోలి శరణ్య, పూదరి గంగోత్రి, నాగబిందు, హర్షిత, మేఘన, పులి శరణ్య ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను బుధవారం ఉపాధ్యాయులు, గ్రామ స్తులు అభినందించారు.

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన అల్లం మనోజ్‌కుమార్ ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యా డు. బుధవారం విడుదలైన ప్రొవిజనల్ జాబితాలో చోటు లభించింది. మనోజ్‌ను గ్రామస్తులు, ఉపా ధ్యాయులు, స్నేహితులు అభినందించారు.

విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

- ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా


వంటలు పరిశీలిస్తున్న పీవో ఖుష్బూ గుప్తా

ఉట్నూర్‌రూరల్: ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఆశ్రమోన్నత పాఠశాలను ఆమె బుధవారం సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యా యుల అటెండెన్స్ , స్టాక్‌రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వంటగది , స్టోర్ రూం, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. సబ్జె క్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు.

'మహాలక్ష్మి' అమలులో ప్రభుత్వం విఫలం


ధర్నాలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు

కైలాస్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైం దని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి ఆరోపించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ప్రకటించిన రూ.2500 నగదు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగం గా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని ప్రకటించిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా.. ఇప్పటికీ అమలు చేయకపోవడం విచారకరమ న్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షు రాలు ధోని జ్యోతి, కార్యదర్శి అనిత, సీతమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

దొంగను పట్టుకున్న గ్రామస్తులు


గ్రామస్తులు పట్టుకున్న దొంగ

భైంసారూరల్: మండలంలోని ఎగ్గాం గ్రామ సమీపంలోని పంటపొలాల్లో బోరు మోటార్లు, కేబుల్ వైర్లు ఎత్తుకెళ్తున్న ముత్యం అనే వ్యక్తిని గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. భైంసా పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన ముత్యం బుధవారం గ్రామ సమీపంలోని వాగు వద్ద మోటారు వైర్‌ను కాలుస్తుండగా గమనించిన గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామంలో గత కొన్ని రోజులుగా బోరు మోటారు కేబుల్ వైర్లు, ట్రాక్టర్ బ్యాటరీలు తదితర వస్తువులు చోరీకి గురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

స్త్రీనిధి రుణ బకాయిలు రూ.16 కోట్లు

- రీజినల్ మేనేజర్ పూర్ణచందర్


మాట్లాడుతున్న రీజినల్ మేనేజర్ పూర్ణచందర్

బోథ్: జిల్లా వ్యాప్తంగా రూ.16 కోట్ల స్త్రీనిధి రుణాలు పేరుకుపోయాయని స్త్రీనిధి రీజినల్ మేనే జర్ పూర్ణచందర్ అన్నారు. రుణాలు చెల్లించకపోతే ఆయా గ్రామాల్లోని మిగతా మహిళా సంఘాలకు సైతం భవిష్యత్‌లో రుణాలు మంజూరు చేసే వీలుం డదన్నారు. బుధవారం ఐకేపీ కార్యాలయాన్ని సం దర్శించి సీసీలతో సమావేశం నిర్వహించారు. అనం తరం విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు రూ.112 కోట్ల రుణాలు ఇచ్చామని, ప్రస్తుతం రూ.16 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. మహిళలకు రూ.50 వేల నుండి రూ.3 లక్షల వరకు రుణాలు ఇస్తున్నా మని అన్నారు. రుణాలు పొందిన మహిళలకు బీమా చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందితే రూ. 10 లక్షలు, సాధారణ మరణానికి రూ.2 లక్షల వరకు బీమా ఉందన్నారు. ఆయా సం ఘాలు రుణాలు చెల్లించాలని అన్నారు. సమావేశం లో ఏపీఎం మాధవ, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు

ఆదిలాబాద్‌టౌన్: పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన ముగ్గురిపై టూటౌన్ పోలీసులు బుధ వారం కేసు నమోదు చేశారు. మంగళవారం రాత్రి ఆదిలాబాద్ పట్టణంలోని తిర్పెల్లి సమీపంలో గల ఓ గోదాంలో 266 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ ముజాహిద్ రసూల్, షౌకత్ అలీ, దేవేందర్ అగర్వా ల్‌పై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ అశోక్ తెలిపారు.

రిమ్స్‌లో వన మహోత్సవం


మొక్క నాటుతున్న రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్ప త్రిలో బుధవారం రెండోరోజు వన మహోత్సవం కొనసాగింది. రిమ్స్ వైద్యులు, మెడికోలు ఆస్పత్రి ఆవరణలో దాదాపు 200 వరకు మొక్కలు నాటారు. పర్యావరణను పరిరక్షించే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో రిమ్స్ వైద్యులు చంద్రశేఖర్, కార్తీక్, దేవిదాస్, మెడికోలు పాల్గొన్నారు.

డెడ్ స్టోరేజీని దాటుతున్న 'సాత్నాల'


ఆదిలాబాద్ నియోజక వర్గంలో 24 వేల ఎకరాల ఆయకట్టు కలిగిన సాత్నాల ప్రాజెక్ట్ డెడ్ స్టోరేజీని దాటుతోంది. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టుకు 70 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు అధికారులు పేర్కొంటు న్నారు. 286.50 మీటర్ల ఎఫ్ఆర్ఎల్, 1.24 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులో ప్రస్తుతం, 279.75 మీటర్ల ఎత్తులో 0.185 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.
- జైనథ్